క్లుప్తంగా

నేడు మంత్రి ఉత్తమ్ పర్యటన

హుజూర్‌నగర్ : రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మంత్రి హుజూర్‌నగర్‌లోని క్యాంప్ కార్యాలయం నుంచి రోడ్డు మార్గంలో నేరేడుచర్లకు బయలుదేరి వెళతారు. అక్కడ 12.15 గంటలకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4 గంటలకు హుజూర్‌నగర్ నుంచి బయలుదేరి హైదరాబాద్‌కు వెళతారు. ఈ వివరాలను మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో రూ. 1.50 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టబోయే సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు బుధవారం రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అలక సరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు భారీగా తరలివచ్చి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు గణపవరం విద్యార్థులు


దీపిక


దాక్షాయని

కోదాడరూరల్ : సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కోదాడ మండల పరిధిలోని గణపవరం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బాణోతు దీపిక, కుక్కడపు దాక్షాయని ఎంపికై నట్లు హెచ్‌ఎం డి.వెంకటేశ్వర్లు, పీడీ జి.రవి మంగళవారం తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వీరు రాణించి ఉమ్మడి జిల్లా జట్టు తరఫున రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను స్నేహితులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పెదవీడులో రక్తదాన శిబిరం


రక్తదానం చేస్తున్న యువకులు

మఠంపల్లి : మండలంలోని పెదవీడులో ప్రజాహిత యువ చైతన్య సంఘం ఆధ్వర్యంలో తలసేమియా బాధితుల కోసం మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. సుమారు 72 మంది యువకులు రక్తదానం చేశారు. 72 యూనిట్ల రక్తాన్ని ఖమ్మంలోని పీఎస్‌సీఎస్ సొసైటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


దుకాణాల యజమానులకు క్యూఆర్‌కోడ్‌లు అందజేస్తున్న తపాలా శాఖ అధికారులు

చిలుకూరు : గ్రామాల్లో పోస్టాఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ హుజూర్‌నగర్ సబ్ డివిజన్ అధికారి సురేష్, సీనియర్ మేనేజర్ రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం చిలుకూరు మండల కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద చిరు వ్యాపారులకు నగదు లావాదేవీలకు సంబంధించిన క్యూర్‌కోడ్‌లను వారు అందజేసి మాట్లాడారు. పోస్టాఫీస్‌లో తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్న బీమా సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు గోపమ్మ, మలాలీ, ధనోజ్ కుమార్, శివరాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

వసతులు కల్పించాలని వినతి

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీ పరిధిలోని దద్దనాల చెరువు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ఎన్‌ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు షేక్ ముస్తఫా కోరారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కాలనీలో సరైన రోడ్లు, మురుగు కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

పుల్లయ్యకు నివాళి

కోదాడరూరల్ : కోదాడ ఏబీఎన్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ తండ్రి పుల్లయ్య మండలంలోని గణపవరంలో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు, పూర్ణచందర్‌రావు, రాము, వాసు, నాగరాజు, గురునాథం, సుభాని ఉన్నారు.

సౌకర్యాలు నిల్.. సమస్యలు ఫుల్

కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస వసతులు కరువు

- కంపు కొడుతున్న బస్టాండ్ ఆవరణ
- మున్సిపాలిటీ మరుగుదొడ్లకు తాళం
- తాగునీటికి తప్పని తిప్పలు
- మంత్రులిచ్చిన హామీలు అమలు చేయాలని ప్రయాణికుల వేడుకోలు


బస్టాండ్‌లో నిరుపయోగంగా ఉన్న తాగునీటి ఆర్వో ప్లాంటు



మున్సిపాలిటీ మరుగుదొడ్లకు తాళం వేసిన ఆర్టీసీ అధికారులు


బస్టాండ్‌లో తాళం వేసి ఉన్న బేబీ ఫీడింగ్ రూమ్

కోదాడ : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమస్యలకు నిలయంగా మారింది. కనీస సౌకర్యాలు కరువయ్యాయి. దీంతో ప్రయాణికులు నిత్యం నానా ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ ఆవరణలో సరైన మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవు. బస్టాండ్ ఆవరణలోనే ప్రయాణికులు మూత్ర విసర్జన చేస్తుండడంతో ఆ ప్రాంతమంతా కంపు కొడుతోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బస్టాండ్‌ను సందర్శించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రకటించినా ఇంతవరకు సౌకర్యాల కల్పనపై అతీగతీ లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు.

ప్రయాణికులకు తాగునీటి తిప్పలు..

కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి కోసం ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. గత సంవత్సరం కొందరు దాతలు మంచినీటి సౌకర్యార్థం వాటర్ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి ఆర్టీసీ అధికారులకు అప్పగించారు. కానీ దాని నిర్వహణను సక్రమంగా చేపట్టకపోవడంతో అది ప్రస్తుతం ఉపయోగంలో లేకుండా పోయింది. కొందరు నీటి వ్యాపారులే దానిని పాడు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక ఇదే ఆవరణలో చంటి పిల్లలకు పాలు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన రూమ్ కూడా ఎప్పుడూ తాళం వేసే ఉంటుంది.

మున్సిపాలిటీ మరుగుదొడ్లకు తాళం

బస్టాండ్‌లో కోదాడ మున్సిపాలిటీ రూ.10 లక్షల వ్యయంతో మరుగు దొడ్లను ఏర్పాటు చేసింది. దీనికి మరో ఐదు లక్షల రూపాయలను ఖర్చు చేసి మంచినీటి పైప్‌లైన్ కూడా వేశారు. ఎమ్మెల్యే చేత అట్టహాసంగా ప్రారంభించారు. కానీ కొద్ది రోజుల తరువాత ఆర్టీసీ అధికారులు దానికి తాళం వేశారు. ఎందుకంటే బస్టాండ్ ఆవరణలో మున్సిపాలిటీ మరుగుదొడ్లు ఉండొద్దని వారు చెబుతున్నారు. మరి మరుగుదొడ్లు నిర్మించే సమయంలో మీరు ఏమి చేశారని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇక ఇదే బస్టాండ్ ఆవరణలో మున్సిపాలిటీ మరో రూ.10 లక్షలు ఖర్చు చేసి ఫ్రీడం పార్క్‌ను కూడా ఏర్పాటు చేశారు. అందులో మొక్కలు నాటారు, పైప్‌లైన్ వేశారు. చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేసి ఆర్టీసీ అధికారులకు అప్పగించారు. కానీ దానిని వారు పట్టించుకోకపోవడంతో అది ప్రస్తుతం మల మూత్ర విసర్జనకు కేంద్రంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మంత్రులు ఇచ్చిన హామీ మేరకు బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

వసతులు కల్పించాలి



విజయవాడ- హైదరాబాద్‌కు మధ్యలో నిత్యం రద్దీగా ఉండే కోదాడ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్వహణ, మంచినీటి సౌకర్యాలు కల్పించాలి. బస్టాండ్‌లో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం చొరవ తీసుకొని కోదాడ బస్టాండ్‌ను మోడల్ బస్టాండ్‌గా మార్చాలి.

– ఈదుల కృష్ణయ్యయాదవ్, కోదాడ

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ రాంబాబు


కోదాడ : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

కోదాడ: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు కోరారు. మంగళవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు లబ్ధిదారులతో మాట్లాడారు. సర్వే సమయంలో లబ్ధిదారుల వివరాలను, ఇంటి ఖాళీ స్థలాల వివరాలను తెలుసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరారు. ఈ విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు. వీలైనంత త్వరగా సర్వేను పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మేనేజర్ రాబిన్, టీపీఓ ప్రసాద్ ఉన్నారు.

ఇళ్ల సర్వే పరిశీలన

మునగాల : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ సిబ్బందికి సూచించారు. మంగళవారం మునగాల మండలంలోని తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి, బరాఖత్‌గూడెం గ్రామాల్లో ఇందిర మ్మ ఇళ్ల సర్వేను వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 46 శాతం సర్వే మాత్రమే పూర్తయిందని, ఇంకా 54 శాతం సర్వే పూర్తికావాల్సి ఉందన్నారు. పంచాయతీ సెక్రటరీలు దేవరం శ్వేత, దేవిరెడ్డి వీరారెడ్డి, జావెద్ సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

- సీఐ చరమందరాజు

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో గంజాయి అమ్మకాలు, రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు అన్నారు. మంగళవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌లో పాలకవీడు, గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాలతో పాటు మున్సిపాలిటీలో గంజాయి రవాణా, నేరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ సర్కిల్‌లో గతం కంటే ప్రస్తుతం నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా దందాలో ఇప్పటికీ నాలుగు కేసులు నమోదు చేసి 27 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మున్సిపాలిటీలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కానీ రోడ్డు విస్తరణలో చాలా సీసీ కెమెరాలు మరమ్మతులకు గురయ్యాయని, త్వరలో దాతల సహకారంతో వాటిని పునరుద్ధరిస్తామన్నారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుపై చైతన్యం తీసుకొస్తామన్నారు. నేరేడుచర్ల మండలంలోని కల్లూరు, పెంచికల్‌దిన్న గ్రామాల్లో 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్‌ఐలు రవీందర్‌నాయక్, లక్ష్మీనర్సయ్య, నరేష్ తదితరులు ఉన్నారు.

ప్రమాదం గమనించి.. సమయానికి స్పందించి


మంటలను అదుపు చేస్తున్న సీఐ

గరిడేపల్లి : హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు మంగళవారం గరిడేపల్లి నుంచి హుజూర్‌నగర్ వెళ్తుండగా గరిడేపల్లి ఎంపీడీఓ కార్యాలయం పక్కన మంటలు చెలరేగడం గమనించారు. పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో మంటలు వ్యాపిస్తున్నాయని గుర్తించి కారు దిగి పక్కనే ఉన్న చెట్ల కొమ్మలను విరిచి మంటలను ఆర్పారు.

మెరుగైన వేతన ఒప్పందానికి ముందుకురావాలి


అభివాదం చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

హుజూర్‌నగర్ : కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందానికి యాజమాన్యాలు ముందుకు రావాలని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పద్మశాలి భవనంలో హుజూర్‌నగర్ పార్ బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని అన్నారు. ఈఎస్‌ఐ, పీఎఫ్ విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ, బీఆర్‌ఎస్‌కేవీ, సీఐటీయూ కార్మిక సంఘాల నాయకులు సలిగంటి జానయ్య, ఎస్ సైదులు పర్వతాలు, పచ్చిపాల ఉపేందర్, శీలం శ్రీను, బెల్లంకొండ గురువయ్య, చింతకాయల రాము, చిట్యాల అమర్‌నాథ్ రెడ్డి, మేళ్లచెరువు ముక్కంటి, మేకపోతుల వీరబాబు, రెడ్డి వెంకన్న, యర్రయ్య, తిరపయ్య, కోటేశ్వరరావు, ధనమూర్తి కార్మికులు పాల్గొన్నారు.

28న లక్ష తులసి పూజ

నేరేడుచర్ల : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్లలోని శ్రీకోదండ రామాలయంలో ఈనెల 28వ తేదీన ఉదయం 8 గంటలకు లక్ష తులసి పూజ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పది మంది వేద పండితులతో సాంప్రదాయబద్ధంగా లక్ష తులసి పూజా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి తులసి దళాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

వేతనం పెంచడంలో నిర్లక్ష్యం

హుజూర్‌నగర్ : రైస్‌మిల్ డ్రైవర్లకు వేతనం, అలవెన్స్ పెంచడంలో మిల్లర్ల అసోసియేషన్ నిర్లక్ష్యం వహిస్తున్నందున సమ్మె నోటీస్ ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఆ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. నాయకులు వెంకన్న, రామయ్య, కోటయ్య, శ్రీను, బ్రహ్మం పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై సీపీఎం నిరసన


కోదాడరూరల్ : నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

కోదాడరూరల్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు మెదరమెట్ల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. దేశానికి రాజ్యాంగాన్ని అందించిన భారత రత్న అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను అమిత్‌షా వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముత్యాలు, దాసరి శ్రీనివాస్, ఏసోబు, ఏడుకొండలు, వెంకన్న, ఉపేందర్ ఉన్నారు.

ఎత్తిపోతల పథకాల్లో పాత సిబ్బందినే కొనసాగించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

నడిగూడెం : నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై ఉన్న ఎత్తిపోతల పథకాల్లో గతంలో పని చేసిన సిబ్బందినే కొనసాగించాలని బీఆర్‌ఎస్ జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు అనంతుల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎత్తిపోతల పథకాలపై గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న సిబ్బందికే ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. వేతనాలు ఇవ్వకున్నా భవిష్యత్ ఉంటుందనే ఆశతో ఏళ్ల తరబడి ఎత్తిపోతల పథకాలపై పనిచేశారన్నారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు భోనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్, బొల్లం శ్రీను, మేకల గంగరాజు, గుండు శ్రీను, షేక్.జలీల్, బడేసాహెబ్, దున్న రవి, తంగెళ్ల లింగయ్య, శ్రీరాముల శేషు, బడుగుల వెంకటేష్, గంటెపంగు వీరబాబు, దున్నా సురేష్, వీరస్వామి, బీరవల్లి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా క్రిస్మస్ సంబరాలు




కోదాడ : జయ పాఠశాలలో ఏసుక్రీస్తు జనన వృత్తాంతంపై విద్యార్థుల నాటక ప్రదర్శన

కోదాడ : పట్టణంలోని పలు పాఠశాలల్లో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఏసుక్రీస్తు జనన వృత్తాంతంపై వివిధ వేషధారణలో ప్రదర్శన నిర్వహించి ఆకట్టుకున్నారు.

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని ఐడియల్ హైస్కూల్‌లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కరస్పాండెంట్ సముద్రాల రాజ్యలక్ష్మి, రమణకుమార్, రాధ, నవ్య, రాజశేఖర్, భసవయ్య పాల్గొన్నారు.



కోదాడ : తేజ స్కూల్‌లో హ్యాపీ క్రిస్మస్ ఇంగ్లిష్ అక్షరాల ఆకారంలో విద్యార్థులు


మేళ్లచెరువు : ఐడియల్ స్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న ఉపాధ్యాయులు

మగతానాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు


మగతానాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మఠంపల్లి : మండలంలోని భీల్యానాయక్‌తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మగతానాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీలు సాముల శివారెడ్డి, తిరుమలశెట్టి అప్పయ్య అన్నారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన మగతానాయక్ సంతాప సభలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంజీనాయక్, రామచంద్రయ్య, బాబునాయక్, నవీన్ నాయక్, భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల నివాళి..

భీల్యానాయక్ తండాలో మంగళవారం జరిగిన మగతానాయక్ సంతాప సభకు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ జగన్‌నాయక్, కోటానాయక్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మగతానాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : మండలంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం చింతలపాలెంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

నడిగూడెం : రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రబీ సీజన్ పనులు ఇప్పటికే మొదలయ్యాయని కావున రైతులకు పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు ఎస్‌కె.లతీఫ్, ఏనుగుల వీరాంజనేయులు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కొరట్ల వెంకటేశ్వర్లు, బీరవల్లి సుధాకర్‌రెడ్డి, కాసాని కిషోర్, సంపత్, పిచ్చయ్య, మల్లెల వెంకన్న, కేశగాని భద్రయ్య, మాతంగి వీరయ్య పాల్గొన్నారు.

బూరుగడ్డలో ఆంజనేయుడికి ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ ఆలయంలో శ్రీఆంజనేయస్వామికి మంగళవారం అర్చకులు, భక్తులు తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, ఆరాధన, గోదాదేవికి అభిషేకం, తదితర పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ యరగాని గురువయ్య, ఈఓ ఎంపీ.లక్ష్మణ్‌రావు, అర్చకులు హరీష్‌కుమారాచార్యులు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకురాలు మృతి

గరిడేపల్లి : సీపీఎం నాయకురాలు పున్నమ్మ మృతి పార్టీకి తీరని లోటని పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌కే యాకూబ్, సీనియర్ నాయకుడు తుమ్మల సైదయ్య అన్నారు. మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన పార్టీ నాయకురాలు రాతికింది పునమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ఆమె మృతదేహాన్ని నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొల్లెపల్లి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, వట్టికూటి అంజయ్య, మచ్చ గుర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ ఆలయంలో పూజలు


చిలుకూరు : ధనుర్మాసం సందర్భంగా చిలుకూరు మండల కేంద్రంలోని చెన్నకేశవ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి సిరికొండ అనంతకృష్ణామాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ ప్రహ్లాద యోగానంద శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, నిత్యహోమం, మూలవిరాట్ స్వామికి పంచ సూక్త విధానంగా పంచామృతాభిషేకం, ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం స్వామి వారిని, అమ్మవార్లను అలంకరించి ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదం రక్తికట్టించారు. కల్యాణ తంతులో భాగంగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ఋత్విగ్వరణం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ నిర్వహించారు. క్షేత్ర పాలకుడైన శ్రీఆంజనేయస్వామికి తమలపాకులతో ప్రత్యేక అర్చనలు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లి రావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, దుర్గాప్రసాద్ శర్మ, సీతారామాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చీలు ముస్తాబు


మఠంపల్లి : శుభవార్త చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన పశువుల పాక


చిలుకూరులో ముస్తాబైన చర్చి

మఠంపల్లి : మండల కేంద్రంలోని శుభవార్త చర్చిలో క్రిస్మస్ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. చర్చిని రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. సలిబిండ్ల జోసెఫ్‌రెడ్డి, తుమ్మా జోసెఫ్ రెడ్డి సహకారంతో పశువుల పాకను అందంగా ఏర్పాటు చేశారు. మంగళవారం అర్ధరాత్రి క్రీస్తు జననం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బుధవారం 25న ఉదయం దివ్యబలిపూజ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం చర్చిలో కొవ్వొత్తుల సమర్పణ, సాయంత్రం పురవీధులలో బాలయేసు, మేరీమాత ప్రతిమలతో తేరు ఉత్సవం చేపట్టనున్నారు. ఇప్పటికే క్రిస్మస్ వేడుకలలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి క్రైస్తవులు శుభవార్త చర్చికి చేరుకున్నారు.

చిలుకూరు : మండల కేంద్రంతో పాటు బేతవోలు, పోలేనిగూడెం, కొండాపురం, జెర్రిపోతులగూడెం, రామాపురం తదితర గ్రామాల్లో బుధవారం జరిగే క్రిస్మస్ పండుగకు చర్చీలు ముస్తాబయ్యాయి. వేడుకలకు మండలవ్యాప్తంగా 42 చర్చీల్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు, చర్చీలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసినట్లు పాస్టర్లు తెలిపారు.

అన్నదానంలో భక్తులు భాగస్వాములు కావాలి


కోదాడ : దాతలను సన్మానిస్తున్న అయ్యప్ప ఆలయ నిర్వాహకులు

కోదాడ : పట్టణ పరిధిలోని అయ్యప్ప దేవాలయంలో 62 రోజుల పాటు జరిగే నిత్యాన్నదాన కార్యక్రమంలో భక్తులు భాగస్వాములు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. అన్నదానానికి మంగళవారం కోదాడకు చెందిన కనగాల వెంకటేశ్వర్లు-సరస్వతి దంపతులు రూ.9,116 విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. నిత్యాన్నదానానికి పెరుగును నకిరేకల్‌కు చెందిన వీఎస్‌ఆర్ డైరీ నిర్వాహకులు పుల్లారెడ్డి అందిస్తున్నట్లు వారు తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో మంగళవారం హైదరాబాద్‌లోని బాచుపల్లికి చెందిన జాస్తి రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు జాస్తి సురేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా వ్యాపారస్తుడు కరివేద చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో వృద్ధులు, అనాథలకు అన్నదానం చేశారు. సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్, ఎల్.శ్రీనివాస్, ఆశ్రమ నిర్వాహకురాలు విజయమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

అయ్యప్ప సన్నిధానంలో..

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం పట్టణానికి చెందిన కాసవరపు శ్రీనివాస్-ఉమ దంపతులు ఏర్పాటు చేశారు. నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, మాలధారులు ఉన్నారు.